# బాలగ్రహ రోగ చికిత్సలు

**బాలరక్ష తిలకము:** పసుపు కొమ్ము కాల్చిన మసి, కారింగువ వీటిని చనుపాలతో రుద్ది శిశువు ముఖమందు తిలకముంచిన బాలురు వోరు పెట్టక సిఖముగా నిద్రింతురు, దృష్టి దోషముగాని పాద ధూళి దోషములు అన్నియు తొలగి వోవును. అందుచే దీనికి బాలరక్ష తిలకమని అందురు. సరస్వతి ఆకు చూర్ణము,వస చూర్ణమును పాలతోగాని, తేనే తో గాని మాటలు వచ్చు సమయమునందు నాకించిన చక్కగా మాటలు వచ్చునట్లు చేయును దీనిని వాగ్వరచనము అందురు.

**బాల సంరక్ష ధూపము:** గేదెకొమ్ము, పెద్దపులిగోరు, పాము కుబుసము వీనిని పురుటింటిలో ధూపము వేసిన, శిశువును బాధింప వచ్చిన సమస్త పాపగ్రహములు దరిచేరకుండా వోవును, దీనిని బాలసంరక్షణ దూపమందురు.

**శిశువోశక తిలకము:** రుద్రాక్ష పూస, దూసరతీగావేరు, వావిలివేరు, వసకొమ్ము, గోరోజనము వీటి మిశ్రమము శిశువులకు నుదుట తిలకము దిద్దిన సర్వ గ్రహ దోషములు తొలగి ఆరోగ్యముగా ఉండును ముందుగా వసకొమ్మును నీల్లువేసి అరగదీసి పిమ్మట మిగిలిన వస్తు వులను కూడా గంధము తీసి అందు గోరోజనము చేర్చి కనికలుగా చేసుకొని వుంచుకోవలెను. కావలసినప్పుడు నీతితో రంగరించుకొని ఆగంధమును తిలకముగా దిద్దవలెను.

**రసకర్పూర దోషము తీసివేయుట:** రస కర్పూరమునందు మూడు దోషములు కలవు. వాటి ముక్కలను చనుపాలయందు ఒక రోజు వుంచి ఆముక్కను నల్ల జీడి గింజల ముద్దలో వుంచి ఒక మూకిటియందు హారతి కర్పూరము సాంబ్రాణి సమభాగాములుగా వుంచి దానిపై ఈ జీడిగింజల ముద్దను వుంచి దానిపై మరల సాంబ్రాణి, హారతి కర్పూరము వుంచి వెలిగించి అది బాగుగా మండి చల్లా రిన తరువాత జీడిగింజల ముద్ద తెల్లబడి అందు గల రసకర్పూరపు ముక్కలు దోష రహితముగా నుండును. ఇట్టి రసకర్పూరమును చంటి బిడ్డలా మాత్రలలో కలుపుకనుటగాని విడిగా సేవించుటకుగాని పనికి వచ్చును.

**కస్తూ రి మాత్రలు** అక్కలకర్ర, కుంకుమ పువ్వు, గోరోజనము, చిత్రమూలము, శుద్ధి చేసిన రసకర్పూరము కస్తూ రి వీనిని సమభాగాములుగా తూచి ఖల్వమందు వుంచి మెత్తగా చూర్ణము చేసి కృష్ణ తులసి, నిజరసముచే మూడు రోజులు బాగా మర్దించి పెద్ద ఆవ గింజ పరిమాణములో మాత్రలు చేసి ఆరబెట్టి సీసాలో భద్ర పరచుకొని బాలురకు వాత పైత్య, శ్లేష్మ దోషములచే కలుగు జ్వరములు, అజీర్తి, దగ్గు, రొంప మున్నగు వానికి ఒక్క మాత్రను పూటకు చనుపాలతో రంగరించి పట్టించిన సంజీవిని బిడ్డల ఆరోగ్యమును కాపాడును

sakalapoojalu